# 65

# "బదులివ్వబడని ప్రార్థనలా"?

## (15:24, 28, 30-33)

"బదులివ్వబడని ప్రార్థనలు" అనే పేరుతో Garth Brooks, 1990లో ఒక పాటను విడుదల చేశాడు.[1] ఫలాని స్త్రీ తనకు భార్య కావాలని అత్యాసక్తితో ప్రార్థించిన యొక యువకుని కథను గూర్చిన పాట అది – అయితే అది జరుగలేదు. జీవితంలో తరువాత – అతడు ఆ స్త్రీని ఎదుర్కొని, ఆమెను పెండ్లి చేసికొనడం తప్పైయుండేదేనని అతడు గ్రహించాడు. ఆ పాట ఈ మాటలతో ముగిస్తుంది: "దేవుని మిక్కిలి గొప్ప వరాలలో ఒకటి జవాబు యివ్వబడని ప్రార్థనలే." దేవుని గూర్చి, ప్రార్థనను గూర్చి దేశీయ మరియు పాశ్చాత్య కళాకారులు పాడిన వాస్తవాన్ని నేను అభినందిస్తాను, కాని ఆ పాటయందలి దైవతత్వ శాస్త్రం కోరదగినదిగా ఉంటుంది. దేవుడు ఆ యువకుని ప్రార్థనకు బదులిచ్చాడు; ఆయన బదులేమంటే, "లేదు." తన పిల్లల ప్రార్థనలకు దేవుడు ఎల్లవేళల బదులిస్తాడు[2] కాని ఆయన బదులు ఎల్లవేళల "అవును" అని కాదు. కొన్నిసార్లు ఆ బదులు, "లేదు," "కొంచెంసేపు ఆగు" లేక వేరొక తగిన జవాబైయుంటుంది.

"ఉత్తర ప్రత్యుత్తరాల అవసరత (15:14–29)" అనే పాఠంలో, రోమా పత్రిక యొక్క ముగింపు మాటలను మనం పఠించనారంభించాం. తన ప్రయాణపు ఏర్పాట్లను పౌలు అవుట్‌లైన్ చేసినట్టు గుర్తించాం. మొదట, "యెరూషలేములోని బీదలైనవారికి ఉపకార ద్రవ్యాన్ని" అతడు యెరూషలేమునకు కొనిపోతాడు (15:26). తరువాత అతడు రోముకును, అక్కడనుండి స్పెయినుకును ప్రయాణించగోరాడు (24, 28 వచనాలు). ఆ సమాచారాన్ని పంచుకున్న మీదట, తాను సాధించగోరినవి సాధించగలుగునట్లు తన నిమిత్తము ప్రార్థించుడని పౌలు తన పాఠకులనడిగాడు.[3] అతడిలా అన్నాడు, "సహోదరులారా, ... మీరు నాకొరకు దేవునికి చేయు ప్రార్థనలయందు నాతో కలిసి పోరాడవలెనని, మన ప్రభువైన యేసుక్రీస్తును బట్టియు, **ఆత్మ**వలని ప్రేమను బట్టియు మిమ్మును బతిమాలుకొనుచున్నాను" (30 వచనం).[4]

పౌలు విన్నపం మనో భావాలతోను, హృదయపూర్వకంగాను నిండియుంది. "మిమ్మును బతిమాలుకొనుచున్నాను [*parakaleo*]" అంటే, "నేను మిమ్మును అడుక్కొంటున్నాను" (JB), "నేను మిమ్మును వేడుకొంటున్నాను" (KJV), "బతిమాలుకొంటున్నాను" (NEB).[5] "ప్రభువైన యేసుక్రీస్తు యొక్క అధికారమును బట్టియు, ఆత్మవలన ప్రేమనుబట్టియు"[6] అతడు వారిని బతిమాలాడు. వారు ప్రార్థించినప్పుడు తేటగాని, ప్రయాసలేని "పౌలుతో ఉండాలని" కాదు. తనతో "కలిసి పోరాడవలెనని" పౌలు అడిగాడు. "పోరాడవలెనని" *sunagonizomai: sun* ("తో") + *agonizomai*

("పోరాడుట"). *Agonizomai* అనే పదంనుండి "agonize" అనేదాన్ని మనం పొందాం. జయించడానికి ఒక జట్టు కలిసి గొప్ప ప్రయాసపడే క్రీడా పోటీలకు సంబంధించి *sunagonizomai* అనే పదాన్ని వాడతారు.[7] పౌలు ప్రార్థనా జట్టులో వారు భాగమై యుండాలని అతడు తన పాఠకులను అడిగాడు.

తన పాఠకులు తన్ను గురించి ఏమని ప్రార్థించకోరాడు? "నేను యూదయలోనున్న అవిధేయుల చేతులలోనుండి తప్పింపబడి యెరూషలేములో చేయవలసియున్న యీ పరిచర్య పరిశుద్ధులకు ప్రీతికరమగునట్లును, నేను దేవుని చిత్తమువలన సంతోషముతో మీ యొద్దకు వచ్చి, మీతో కలిసి విశ్రాంతి పొందునట్లును" ప్రార్థించమన్నాడు (31, 32 వచనాలు). ఈ పాఠంలోని మిగిలిన దానిలో, పౌలు యొక్క ప్రార్థనా విన్నపాలు దాదాపు కాలక్రమములో చూద్దాం. వాస్తవానికి పౌలు ఏమి కోరుకున్నాడు నిజానికి అతడు ఏమి పొందాడో వాటిని పోల్చుదాం. మనకు తెలిసినంతమట్టుకు, ప్రతి విన్నపం "అవును" అనే జవాబు పొందింది – కాని ప్రతి "అవును" అనేదానికి మినహాయింపుగా చెప్పబడిన లక్షణాలున్నాయి. పౌలు ప్రార్థనలేవీ "జవాబు పొందని ప్రార్థనలు" కావని మనం నిశ్చయంగా తెలిసికోవచ్చు.

## యెరూషలేములో అంగీకరింపబడడమా? (15:31బి)

**పౌలు వాంఛించిందేమి**

"యెరూషలేములో చేయవలసియున్న తన పరిచర్య పరిశుద్ధులకు ప్రీతికరంగా ఉండాలని" (31బి వచనం) రోములో ఉన్న క్రైస్తవులను ప్రార్థించుమని పౌలు అడిగాడు. "యెరూషలేములో అతని పరిచర్య" అవసరతలో ఉన్న క్రైస్తవులకు ఉపకార ద్రవ్యం అందించడం (25, 26 వచనాలు చూడు). ఆ చందా యూదులు అన్యజనులకు మధ్య సంబంధాలు మెరుగుపడతాయని పౌలు నిరీక్షించాడు. అయినా, అన్యజనులలోనుండి క్రైస్తవులైనవారి ఈవిని యూదులలోనుండి క్రైస్తవులైనవారు నిరాకరించియుండినట్టయితే, మేలుకంటే పరిస్థితి ఎక్కువ కీడుగా మారియుండేది. నీవు ఎవరికైనా ఒక బహుమానం యివ్వ కోరినప్పుడు, అతడు లేక ఆమె దాన్ని నిరాకరించి నట్టయితే, నీవు ఎలా ఫీలౌతావు?

యెరూషలేములోని క్రైస్తవులు ఆ ఈవిని అంగీకరించకపోవడానికి చాల కారణాలున్నాయి. ఒక కారణం గర్వమైయుండవచ్చు. పూర్తి అవసరతలో ఉన్ననూ, కొందరు యితరుల సహాయాన్ని అంగీకరించలేనంత గర్వంగా ఉంటారు. కనికరం కలిగి యిచ్చువారమైయుండడం అవసరం మాత్రమే కాదు, మరోవైపు కృతజ్ఞతతో దాన్ని పొందేవారు సహితం అవసరమైయుంటారు. పౌలును, అతని పనిని యెరూషలేమునందు క్రైస్తవులు అనుమతించలేదు గనుక అతడు తెచ్చిన ఉపకార ద్రవ్యాన్ని వారు నిరాకరించవచ్చు. ఇంతకుముందు పౌలు స్థితిని యూదయలో[8] క్రైస్తవులు ఎదుర్కొన్నారు (అపొస్తలుల కార్యములు 15:1, 2 చూడు). పౌలు పరిచర్యకు సపోర్టు యిచ్చినట్టు కన్పించకుండేలా మొండిగా వారు దాన్ని నిరాకరించవచ్చు.

అన్యజనములుండిన స్థానిక సంఘాలనుండి వచ్చిన సహాయాన్ని వారు నిరాకరించే అవకాశముంది. గనుక ఆ పరిచర్య యెరూషలేములోని పరిశుద్ధులకు ప్రీతికరమగునట్లు ప్రార్థించుడని తన పాఠకులను అతడు అడిగాడు.

**పౌలు పొందిందేమి**

ఆ ఈవి అంగీకరింపబడిందా? నిశ్చయంగా మనం చెప్పలేం.[9] ఏదియెలాగున్నా, తాను యెరూషలేమునకు చేరుకున్నప్పుడు, అక్కడున్న సభ్యులచేతను, సంఘ నాయకుల చేతను పౌలు దయగా ఆహ్వానించబడ్డాడో లేదో మనకు తెలియదు (అపొస్తలుల కార్యములు 21:17-20ఎ చూడు). తరువాత, "నేను నా స్వజనులకు దాన ద్రవ్యములను కానుకలును అప్పగించుటకు వచ్చితిని" అని అతడు గవర్నరైన ఫేలిక్స్‌కు తెలిపాడు [యెరూషలేమునకు] (అపొస్తలుల కార్యములు 24:17). ఆ "దాన ద్రవ్యములు" యెరూషలేములోని పరిశుద్ధులకు అంగీకారముగా ఉండినట్టు అనేకమంది రచయితలు ఊహించారు. అది నిజమైతే, ఆ ప్రార్థనలో ఒక భాగానికి దేవుని జవాబు "అవును" అనియే.

ఏదియెలాగున్నా, ఈ "అవును" అనేది మినహాయింపుగా చెప్పబడినదైయుంటుంది: "అవును, ఆ ఈవి అంగీకరింపబడుతుంది కాని, నీ బ్రదుకును ఇరకాటంలో పెట్టే పరిస్థితులకు నీవు అంగీకరించితేనే." అపొస్తలుల కార్యములు 21లో యెరూషలేమునకు చేరుకున్నప్పుడు పౌలును గూర్చిన వర్ణనను చూడు. యూదులలోనుండి క్రైస్తవులైన అనేకులు, పౌలును అవమానించుతూ, తమ వారసత్వాన్ని అతడు వదులుకున్నట్టు తలంచుతున్నారు (20బి, 21 వచనాలు). దేవాలయానికి వెళ్లి అక్కడ అర్పణలలో పాల్గొనుమని సంఘ నాయకులు పౌలును కోరారు (22-25 వచనాలు).[10] పౌలు వారి విన్నపానికి అంగీకరించనప్పుడు, కల్లోలం రేగింది.

యెరూషలేములో అతడు అంగీకరింపబడడానికై చేసిన పౌలు ప్రార్థనకు దేవుడు బదులిచ్చాడా? తప్పకుండా, ఆయన యిచ్చాడు - "అవును" అని ఆయన చెప్పియుండ వచ్చు. ఏదియెలాగున్నా, ఆ జవాబు "అవును, కాని ... ."

## యెరూషలేములో కాపుదలయా? (15:31ఎ)

**పౌలు వాంఛించిదేమి**

విశ్వాసుల వద్దనుండి పౌలు కేవలం అంగీకారాన్ని మాత్రమే కోరలేదు. అవిశ్వాసులనుండి కాపుదలను సహా అతడు కోరాడు: "యూదయలోనున్న అవిధేయుల[11] చేతులలోనుండి తప్పింపబడడం సహా అతడు కోరాడు" (31ఎ వచనం). "యూదయలో అవిధేయులైనవారు" యేసును మెస్సీయగా అంగీకరించడానికిని, తమ యజమానిగా ఆయనను వెంబడించడాన్ని నిరాకరించినవారే.

యెరూషలేములో క్రైస్తవులు కాని యూదులచే తాను ఎలా ట్రీట్ చేయబడతాడో దాన్నిగూర్చి పౌలు అక్కర కలిగియుండడానికి ఎంతైనా ఆస్కారముంది. వారికి అతడు

విశ్వాస ద్రోహి. అతన్ని శాశ్వతంగా నోరు మూయించాలని కొందరు తలంచారు. అతని సువార్త ప్రయాణాలలో, రోమా అధికారుల యెదుటికి యూదులు అతనిని ఈడ్చుకు పోయారు (అపొస్తలుల కార్యములు 18:12), కొట్టారు (2 కొరింథీయులకు 11:24), చంపడానికి అతనిపై రాళ్లు రువ్వారు (అపొస్తలుల కార్యములు 14:5). ముందు, అతడు మారిన తరువాత యెరూషలేమునకు వచ్చినప్పుడు, కొందరు అతని చంప ప్రయత్నించారు (అపొస్తలుల కార్యములు 9:28, 29). R. C. Bell యిలా రాశాడు, "క్రీస్తుయెడలనున్న తన ఏకాగ్రత, తన స్వజనుల కొరకైన గాఢమైన ప్రేమ మరల యెరూషలేమును సందర్శించేలా అతనిని ప్రేరేపించిందే గాని మరేది కాదు."[12]

రోమీయులకు పౌలు పత్రిక వ్రాయడం ముగించిన తరువాత, యెరూషలేమునకు పౌలు తన ప్రయాణాన్ని సాగించాడు. అక్కడ ఉన్న అపాయాన్ని అతడు బాగుగా ఎరుగు (అపొస్తలుల కార్యములు 20:23; 21:4, 11లను చూడు); "నేనైతే ప్రభువైన యేసు నామము నిమిత్తము యెరూషలేములో ... చనిపోవుటకును సిద్ధముగా ఉన్నానని" చెప్పాడు (అపొస్తలుల కార్యములు 21:13). అయినా, అతడు అక్కడ చావడనే నిరీక్షణ మాత్రం కలిగియున్నాడు – అతడు రోముకు ఆ తరువాత స్పెయినుకు వెళ్లగలననే నమ్మకంతో ఉన్నాడు. "యూదయలోనున్న అవిధేయుల చేతులలోనుండి" "తప్పింపబడు నట్లు" అతడు ప్రార్థన చేశాడు.

"తప్పింపబడడమనేది" మొదట పట్టబడి ఆ తరువాత వదలిపెట్టబడవలసిన అవసరం లేదు. "తప్పింపబడడమనే" మాట *rhuomai* నుండి వచ్చింది – "నుండి కాపాడ బడడమనే" అర్థం కావచ్చు.[13] "నుండి తప్పింపబడడమని" KJV అంది. అవిశ్వాసులతో ఏ విధమైన సంఘర్షణనుండియైనా తప్పింపబడడమని పౌలు కోరుకొనడమైయుంది.

### పౌలు పొందిందేమి

తప్పింపబడడానికైన పౌలు ప్రార్థనకు దేవుడు జవాబిచ్చాడా? అవును – జవాబు అని తాను ఎదురు చూచిన రూపంలో అది కాకపోవచ్చు.

యెరూషలేములో లోనణగియున్న అపాయాన్ని గూర్చిన పౌలు అక్కర సరియైనదే. దేవాలయానికి వెళ్లమనే సంఘ నాయకుల సలహాకు అతడంగీకరించినప్పుడు, ఒక గుంపు అక్కడుంది. మిక్కిలి కీడును నమ్మడానికి సిద్ధమైయుంది (అపొస్తలుల కార్యములు 21:27–30). చావగొట్టడానికి మూక వెళ్లుతుండగా (31ఎ, 32బి వచనాలు), ప్రభువు అతని తప్పించారు. ఎలాగు? ఒక దేవదూతను పంపడంవలననా? లేదు. యెరూషలేములోని తోటి క్రైస్తవులవలననా? లేదు. యెరూషలేములో ఉండి, అతని ఖైదీగా తీసికొనిన రోమా సైనికులవలన (31–34 వచనాలు).

ఇది జరిగిన కొద్ది సేపటికి, "తాము పౌలును చంపువరకు అన్నపానములు పుచ్చుకొనమని" 40 మంది యూదులు ఒట్టుపెట్టుకున్నారు (23:12; 13 వచనం చూడు). మరల, అపొస్తలుని మేనల్లుని ఉపయోగించుకొనడం ద్వారా ప్రభువు పౌలును తప్పించాడు (16–22 వచనాలు), కొందరు సైనికులు కూడ యిందులో ఉన్నారు. ఆ సైనికులు అతని బంధించి కైసరయకు తోడుకొనిపోయారు. అక్కడ అతడు చెరసాలలో

వేయబడ్డాడు (23–35 వచనాలు). రెండు సంవత్సరాల తరువాత, మాటుగా ఉండి అకస్మాత్తుగా మీదపడి చంపాలని కుట్రపన్నారు (25:1–3). ఈసారి ప్రభువు తన అపొస్తలుడుగా అతని తప్పించారు. రోమా పౌరుని హక్కు ఉపయోగించుకొని కైసరు ఎదుట తాను విన్నవించుకుంటానన్నాడు (9–12 వచనాలు). జన్మతో రోమా పౌరత్వాన్ని ఏర్పాటు చేసి, అతన్ని తప్పించే ఏర్పాటు సంవత్సరాల ముందుగానే ప్రభువు చేసినట్టున్నాడు (22:25–28 చూడు).[14]

పౌలు ప్రార్థనకు దేవుడు యోగ్యతతో కూడిన "అవును" అనే ప్రత్యుత్తరమిచ్చాడు: "అవును, నిన్ను అవిధేయుల చేతిలోనుండి విడిపిస్తాను, కాని నీ మార్గాల్లో నీవు ఎన్నడూ ఎదురు చూడవద్దు." మరల, దేవుని జవాబు, "అవును, కాని ... ."

## రోముకు ప్రయాణమా? (15:32)

### పౌలు వాంఛించిందేమి

రోము ప్రయాణం గూర్చి పౌలు చాల కాలంగా ప్రార్థిస్తున్నాడు (రోమా 1:9బి, 10 చూడు). ఇప్పుడు, మన మూల వాక్యంలో, యెరూషలేములో తాను అంగీకరింపబడడానికిని "దేవుని చిత్తమువలన సంతోషముతో మీ యొద్దకు వచ్చి, మీతో కలిసి విశ్రాంతి పొందునట్లును" అనుగ్రహింపబడునట్లు కోరబడింది (15:32). తాను కోరినట్టే యెరూషలేములో జరిగినా, అది టెన్షన్‌తో కూడిన సమయమైయుంటుంది. రోముకు చేరి అక్కడున్న క్రైస్తవులతో ఎట్టకేలకు వారి సహవాసంవలన ఆదరణ పొందడం ఎంత ఆనందంగా ఉంటుందో! "అప్పుడు నేను మీ యొద్దకు ... సంతోష హృదయంతో వస్తాను, మీతో నేను కొద్ది సెలవు దినం సహా ఎంజాయ్ చేస్తాను" అని J. B. Phillips' అంటాడు.

### పౌలు పొందిందేమి

రోముకు వెళ్లాలనే పౌలు ప్రార్థనకు దేవుడు బదులిచ్చాడా? తప్పకుండ. మరల, ఎలాగైనా, "అవును" అనేదానికి యోగ్యతలున్నాయి.

సాధారణ పరిస్థితులలో, యెరూషలేముకు వెళ్లి అక్కడనుండి తిరిగి రోముకు వెళ్లడానికి మూడు నెలలు పట్టియుండవచ్చు. మూడు నెలల ప్రయాణానికి బదులు రమారమి మూడు సంవత్సరాలు పట్టింది. ఎదురు చూడని రెండు సంవత్సరాల కాలం పౌలు జైలుల్లో కైసరయలో గడిపాడు (అపొస్తలుల కార్యములు 24:27 చూడు). అతడు కైసరుకు అప్పీల్ చేసుకొన్న తరువాత, రోముకు ఓడ ప్రయాణంలో, మెలితే వద్ద ఎదురు చూడని మూడు నెలలు గడపవలసి వచ్చింది (28:11ఎ చూడు).

క్రీస్తునందున్న తన సహోదర సహోదరీల సహవాసాన్ని అనుభవించడానికి సువార్తికుడు రోముకు రావడానికి బదులుగా, అతడు ఖైదీగా వచ్చాడు. మార్గంలో రోములోని క్రైస్తవులను సందర్శించి స్పెయినుకు "వెళ్లేదానికి" బదులు (రోమా 15:24), ఆ తరువాత రెండు సంవత్సరములు రోములోనే గడిపాడు (అపొస్తలుల కార్యములు

28:30 చూడు). కైసరు ఎదుట నిలబడడానికి ముందు అతడు సంకెళ్లతో బంధింప బడ్డాడు. మరోసారి, దేవుని జవాబు, "అవును, కాని ...": "అవును నీవు ఎట్టకేలకు రోము చేరుకుంటావు, కాని నీవు దృష్టియుంచిన మార్గంలో కాదు."

## స్పెయినులో సువార్త సేవయా? (15:24, 28, 32)

### పౌలు వాంఛించిందేమి

ప్రార్థనా విన్నపాల్లో పౌలు ప్రత్యేకించి స్పెయినును ప్రస్తావించలేదు, కాని రోములోని క్రైస్తవులతో విశ్రాంతి పొందాలనే ప్రతిపాదనలో స్పెయిన్ ప్రయాణం తప్పక పౌలు మనస్సులో ఉంది (32 వచనం) వారి సహవాసాన్ని కొంతసేపు అనుభవించిన మీదట తాను స్పెయినుకు వెళ్లే మార్గంలో సహాయం పొంద నిరీక్షించినట్టు అతడు ప్రస్తావించాడు (24 వచనం; 28 వచనం చూడు). రోమా సామ్రాజ్యం పశ్చిమ ప్రాంతంలో తన ప్రయాసను విస్తరింపజేయడాన్ని ప్రార్థించలేదని ఊహించడం కష్టమౌతుంది.

### పౌలు పొందిందేమి

పౌలు స్పెయినును చేరుకోవాలని ప్రార్థించాడని ఊహించుతూ, "దేవుని జవాబు ఏమైయుందో; పౌలు ఎప్పుడైనా స్పెయిను వెళ్లాడా?" అని ఆశ్చర్యపోతాం. ఈ ప్రశ్నలకు మనం నిశ్చయతతో జవాబు చెప్పలేం. "అతడలా చేశాడని క్రొత్త నిబంధనలో గాని, లేక ఆది [సంఘ] రచనలో గాని ఏ చారిత్రక రికార్డు లేదు" అని Charles Hodge అన్నాడు. అయినప్పటికి, "అనేకమంది రచయితలు అలా జరిగినట్టు అనుకున్నారు" అని Hodge ముందు దానితో చేర్చాడు.[15] పౌలును గోరి రోమావాడైన క్లెమెంత్ "లోకమంతటికి అతడు నీతిని బోధించాడు, మరియు పశ్చిమ హద్దులకు చేరి [పౌలు దినంలో రోమా సామ్రాజ్యానికి స్పెయిన్ పశ్చిమ సరిహద్దు] ఏలికల ఎదుట అతడు సాక్ష్యమిచ్చాడు."[16] తన మనస్సులో గురిపెట్టుకున్నప్పుడు, ప్రక్కకు చూడడానికి పౌలు నిరాకరిస్తాడు,[17] స్పెయినులో సువార్త ప్రకటించే ప్లాన్ను అతడు జరిగించాడు. మరల, అయినా, యిది నిశ్చయమని మనం ఎరుగలేం.

అనేకమంది పండితులు నమ్మేదేమంటే, అపొస్తలుల కార్యాలలో వ్రాయబడిన సంఘటనలు ముగిసిన తరువాత, త్వరలోనే పౌలు కైసరు ఎదుట నిలిచినట్టును, విడుదల పొంది, తన ప్రయాసను కొనసాగించినట్టును (నమ్ముతారు). ఈ సమయంలో మొదటి తిమోతి, తీతు పత్రికలను పౌలు వ్రాసియుండవచ్చు. రోమా అధికారులచే హింస ఆరంభమైనప్పుడు, పౌలు తిరిగి బంధింపబడి చివరిగా చంపబడినట్టు నమ్మబడుతుంది (2 తిమోతి 4:6–8 చూడు). పౌలు స్పెయినుకు పోయి ఉంటే మాత్రం రోము రెండు సార్లు అతని బంధించిన మధ్య కాలమైయుండాలి.

పౌలు స్పెయినుకు వెళ్లలేకపోయినట్టయితే, దేవుని జవాబు "లేదు, నీవు మరొక ప్రాముఖ్యమైన పని చేయవలసియుంది" అనేదైయుంటుంది. పౌలు స్పెయినుకు వెళ్లియుంటే, మరల దేవుని జవాబు "అవును ... కాని": "అవును, నీవు ముందుగా

ప్లాన్ చేసినదానికంటే ఎక్కువ కాలం నీవు ఆగబోతున్నావు." ఏ విధంగానైనా, పౌలు ప్రార్థనకు దేవుడు జవాబు యిచ్చాడని మనం నిశ్చయం చేసికోవచ్చు.

## ముగింపు (15:33)

తమ ప్రార్థనలయందు తనతో కూడ ప్రయాసపడుడని పౌలు రోములోని క్రైస్తవులను అడిగిన తరువాత, చిన్న దీవెన యొకటి అందులో దూర్చాడు (అతడు యిలా తరచుగా చేస్తుంటాడు [15:5, 6, 13]): "సమాధాన కర్తయగు దేవుడు మీ కందరికి తోడైయుండును గాక. ఆమేన్" (33 వచనం). "సమాధానము" (*shalom* అనేదానికి గ్రీకు సమము *eirene*) అది సాధారణమైన హెబ్రీ గ్రీటింగ్. అన్యజనులకు యూదులలోనుండి ఏర్పరచబడిన అపొస్తలుడు, దాదాపుగా ఎక్కువగా అన్యజనులతో కూడిన స్థానిక సంఘానికి యూదుల దీవెనను యిస్తున్నాడు.

"బదులివ్వబడని ప్రార్థనలు" అని మనం ఈ పాఠాన్ని ఆరంభించాం. పాట రచయిత యొక్క ఉద్దేశం మంచిదైనా, దేవునికి సన్నిహితంగా ఉన్నవారికి బదులివ్వబడని ప్రార్థనలు ఏవీ ఉండవు అని మనం సలహా యిచ్చాం. దేవుడు ప్రతి ప్రార్థనకు మనం కోరిన విధానంలోనే జవాబు యివ్వకపోవచ్చు, కాని ప్రభువు జవాబిస్తాడని మనం నిశ్చయం కలిగియుండవచ్చు[18] – ఆయన పౌలుకు యిచ్చినట్టి జవాబు: "అవును, కాని … ."

దేవుని జవాబులతో పౌలు తృప్తి చెందాడా? "దేవుని చిత్తము" అనే వచనం 32 మాటలను తప్పిపోనియ్యవద్దు: "నేను దేవుని చిత్తమువలన సంతోషముతో మీ యొద్దకు వచ్చి మీతో కలిసి విశ్రాంతి పొందునట్లు." తన యిష్టానికి పైన పౌలు ఎల్లవేళలా దేవుని చిత్తాన్ని ఉంచుతాడు (రోమా 1:10; 1 కొరింథీయులకు 4:19లను చూడు). John R. W. Stott యిలా రాశాడు, "ప్రార్థన యొక్క ఉద్దేశం దేవుని చిత్తాన్ని మన చిత్తానికి ఎంచుకొనడం కాదు, కాని మన చిత్తాన్ని ఆయన చిత్తంతో ఏకీభవింపజేయడమైయుంది."[19]

"బదులివ్వబడని ప్రార్థనలు" అన్న రచయిత సరియైన పదాలను ఉపయోగించి యుండకపోవచ్చు, కాని వారి ప్రాథమిక ఉద్దేశం రైటే, మన ప్రార్థనలకు "లేదు" – లేక "అవును, కాని … ." అనే జవాబు యివ్వడం దేవుడు ప్రసాదించిన గొప్ప దీవెనలలో ఒకటైయుంది.

---

## సువార్తికులకు, ఉపదేశకులకు నోట్సు

" 'అవును, కాని …' అని దేవుడు చెప్పినప్పుడు" అనే మరొక పేరు ఈ పాఠానికి పెట్టవచ్చు. పౌలు ప్రార్థనలకు ప్రతిసారి దేవుడు "అవును మరియు కాదు" అని బదులిచ్చినట్టు ఒక రచయిత అన్నాడు. ఉదాహరణకు, "అవును, నీవు రోముకు వెళ్లతావు; కాని అది మంచి ప్రయాణం కాదు." ఈలాటి పంథాను ఉపయోగించితే, 'అవును మరియు కాదని' దేవుడు చెప్పినప్పుడు" అని నీవు దీన్ని పిలువవచ్చు.

ఈ పాఠంకొరకు నీవు సిద్ధపడుతున్నప్పుడు, 20:1–27:1లోని సంఘటనతో

పరిచయం చేసికో. ...

సూచనలు

[1]Pat Alger, Larry Bastian, and Garth Brooks, "Unanswered Prayers" (1990). [2]దేవుడు తన పిల్లల ప్రార్థనలకు ఎల్లప్పుడు జవాబిస్తాడు, తన పిల్లలు కానివారికి ఆలాటి వాగ్దానమేమియు లేదు. [3]తనకొరకు ప్రార్థించుడని పౌలు తరచుగా తన పాఠకులను అడిగాడు (2 కొరింథీయులకు 1:11; ఎఫెసీయులకు 6:19; కొలొస్సయులకు 4:3; 1 థెస్సలొనీకయులకు 5:25; 2 థెస్సలొనీకయులకు 3:1). [4]దేవత్వంలోని ముగ్గురు వ్యక్తులను సూచించే క్రొత్త నిబంధన లేఖనాల్లో యిది ఒకటి. (మత్తయి 3:16, 17; 28:19; రోమా 8:9, 11; 2 కొరింథీయులకు 13:14; ఎఫెసీయులకు 2:18; 1 పేతురు 1:2.) [5]*Parakaleo* పై నోట్సును "రూపాంతరము చెందిన జీవితం (12:1, 2)" అనే పాఠమును *రోమీయులకు, 4*లో చూడు. [6]Adapted from Douglas J. Moo, *Romans,* The NIV Application Commentary (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 2000), 490. [7]Bruce Barton, David Veerman, and Neil Wilson, *Romans,* Life Application Bible Commentary (Wheaton, Ill.: Tyndale House Publishers, 1992), 284. [8]యూదయ పాలస్తీనాకు దక్షిణ రాష్ట్రం. యెరూషలేము దానికి ముఖ్య పట్టణం. [9]పౌలు ప్రయాణాలు, కార్యకలాపాల్లో లూకా చందాను గూర్చి ఎక్కువగా చెప్పలేదు. [10]ఈ సలహా భౌతిక ఆత్మ సంబంధమైన అపాయాన్ని సూచించినా, "అందరి అన్ని విషయములవంటివాడుగా" పౌలు ఉండగోరాడు (1 కొరింథీయులకు 9:22).

[11]కొన్ని తర్జుమాలు "అవిధేయతకు" బదులుగా "అవిశ్వాసం" లేక దానికి దగ్గర పదాన్ని ఉపయోగించారు. ఈ మాటకు గ్రీకులో "అవిధేయత" అని అర్థం. విధేయతతో కూడిన విశ్వాసముండాలని పౌలు మరోసారి చూపించాడు. [12]R. C. Bell, *Studies in Romans* (Austin, Tex.: Firm Foundation Publishing House, 1957), 183. [13]W. E. Vine, Merrill F. Unger, and William White, Jr., *Vine's Complete Expository Dictionary of Old and New Testament Words* (Nashville: Thomas Nelson Publishers, 1985), 157. [14]పౌలు యొక్క రోమా పౌరత్వం రోపర్ 333–36లో చర్చింపబడింది. [15]Charles Hodge, *Romans,* The Crossway Classic Commentaries (Wheaton, Ill.: Crossway Books, 1993), 387. [16]Clement of Rome *1 Clement* 5:7. [17]రెండవ సువార్త ప్రయాణంలో, పౌలు ఆసియా ప్రాంతాలకు వెళ్లాలని ఉన్నాడు కాని పరిశుద్ధాత్ముడు అనుమతించలేదు (అపొస్తలుల కార్యములు 16:6). తరువాత పౌలు మూడవ ప్రయాణంలో ఎఫెసీ పట్టణమునకు వచ్చినప్పుడు ఆసియాలో ఉన్నాడు (అపొస్తలుల కార్యములు 18:19–21; 19:1 చూడు). [18]నీ ప్రార్థనా జీవితమునుండి కొన్ని ఉదాహరణలను ఉపయోగించు. [19]John R. W. Stott, *The Message of Romans: God's Good News for the World,* The Bible Speaks Today series (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1994), 389.